# ఇవేమి నిర్ణయాలు...?



## టిటిడి పాలకమండలి నిర్ణయాలపై సమీక్ష

**పాలకమండలికి కొన్ని ప్రశ్నలు :**

1. రాత్రుల్లో ఆలయం ముందు ఆరుబయట నిద్రపోతున్న వారు దర్శనం తర్వాత అక్కడ నిద్రపోతున్నారా? దర్శనానికి ముందు అక్కడ నిద్రపోతున్నారా?
2. క్యూకాంప్లెక్స్ ద్వారా ఉచిత దర్శనాలకు ఏ సమయంలో వదులుతున్నారు?
3. తిరుమలకు వచ్చే భక్తుల గమనం దర్శనాన్ని బట్టి వుంటుందా? గది దొరకటాన్ని బట్టి వుంటుందా?
4. యాత్రీకులు గది ఎందుకు తీసుకుంటున్నారు?
5. గది తీసుకున్న వారు రెండు, మూడు రోజులు ఎందుకు ఖాళీ చేయరు?
6. ఏఏ చర్యలు తీసుకుంటే భక్తులకు గదులతో వీలైనంత తక్కువ సమయం పని వుంటుంది?
7. పోలీసులను పెట్టి గదులను ఖాళీ చేయించాలనే ఆలోచనకు బదులు, భక్తులే ఎవరికి వారు గదులను వీలైనంత త్వరగా స్వచ్ఛందగా ఖాళీ చేసే విధంగా పాలసీ ఎందుకు మార్చరు?
8. భక్తులు తిరుమలకు రాగానే పి.ఎ.సిలను (పిలిగ్రీం అమెనిటీస్ కాంప్లెక్స్‌లను) ఎందుకు వినియోగించుకోవటం లేదు?
9. బస విషయంలో తక్షణం తీసుకోవాల్సిన చర్యలను పాలకమండలి ఎందుకు పట్టించుకోదు?
10. పద్మావతి అతిథిగృహాల వద్ద ఏ.సి అమెనిటీస్ కాంప్లెక్స్‌ను ఎందుకు నిర్మించటం లేదు?
11. తిరుమలలో గదులు ఎన్ని వున్నాయి? వాటిలో విఐపి కోటాలో ఎన్ని తీసుకుంటున్నారు? సామాన్యులకు ఎన్ని కేటాయిస్తున్నారు?
12. తిరుమల ఎం.బి.సిలోని టిటిడి పాలకమండలి ఛైర్మన్, బోర్డు సభ్యుల కార్యాలయాలను స్వచ్ఛందంగా మూసివేయగలరా?
13. తిరుమల విహారయాత్రా స్థలమా? ఆధ్యాత్మిక కేంద్రమా?
14. మరో 10 సంవత్సరాల తర్వాత గానీ, 20,50 సంవత్సరాల తర్వాత ఎలాంటి పరిస్థితి వుంటుంది?

### దర్శనం తర్వాతే ఆలయం ముందు నిద్ర...

గదులు దొరకక పోవటం వల్ల ఆలయం ముందు భక్తులు సేదతీరుతున్నారని, దాదాపు అన్ని పత్రికలు ఫొటోలతో సహ ప్రచురిస్తుంటాయి. కొన్ని పత్రికలు తిరుమలలో అంత ఖాళీ జాగా వున్నపుడు గదులు నిర్మించి ఇవ్వవచ్చని కూడా సలహా ఇస్తుంటాయి. బహుశా ఇలాంటి పరిస్థితిలో టిటిడి పాలకమండలి ఈ నిర్ణయం తీసుకున్నట్టుంది. నిజానికి ఆలయం ముందు ఆరుబయట నిద్రపోతున్న భక్తులు ఎవరో తెల్సుకుంటే చాలా క్లారిటీ వస్తుంది. అందులో 80 శాతం మంది దర్శనం పూర్తి చేసుకుని అక్కడ నిద్రించేవారే. వారు ఎందుకు రాత్రుల్లో ఆలయం ముందు నిద్రిస్తున్నారు?

### రాత్రి 8 తర్వాతే సర్వ దర్శనం..!

తిరుమలలో పాలకులు సామాన్యులకు ఏ సమయంలో దర్శనం చేయిస్తారో తెలుసా? రాత్రి 8 గంటల నుంచి రాత్రి 2 గంటల వరకు కూడా సర్వదర్శనం చేయిస్తారు. ఆ సమయంలో మహాలఘులో బలంగా లాగిపడేస్తారు. రాత్రి 10గంటలపైన ఆలయం వెలుపలకు వచ్చే భక్తులు అంతరాత్రుల్లో ఎక్కడకు వెళ్లాలి. రాత్రి 12పైన తిరుపతికి బస్సులు వుండవు. ఒకవేళ వున్నా అంతరాత్రుల్లో తిరుపతికి దిగినా తిరుపతిలో ఎక్కడ వుండాలి. భద్రత వుంటుందా? అందుకే ఉదయం వరకు దేవుడి సన్నిధిలో ధైర్యంగా వుండి, వేకువ జామున తిరుపతికి బయలుదేరి వెళతారు. ఇలాంటి పరిస్థితిలో ఎలాంటి రిసెప్షన్ విధానం సామాన్య భక్తులకు మేలు చేస్తుంది?

### మూడు సంవత్సరాల వరకు ఏ చర్యలు తీసుకోరా?

టిటిడిలో ఏ పనీ త్వరగా పూర్తి కాదు. 314 కోట్లతో బస నిర్మాణం గురించే తీసుకుందాం. ఆ భవన నిర్మాణం వల్ల జరిగే నష్టాల సంగతి తర్వాత చర్చిద్దాం. ప్రస్తుతానికి పాలకమండలి చర్య సరైనదే అని కాసేపు అనుకుందాం. ఆ భవన నిర్మాణం పూర్తి కావటానికి కనీసం మరో మూడు సంవత్సరాలు పడుతుంది. అప్పటి వరకు గదుల విషయంలో భక్తులు ఇలాగే ఇబ్బందులు పడాల్సిందేనా?

**314కోట్లతో తిరుమలలో 12వేల మందికి సరిపోయేలా సుమారు 2,500 గదులతో శ్రీనివాసం తరహాలో అతి పెద్ద కాంప్లెక్స్‌ను నిర్మించాలని, అమృతోత్సవాల సందర్భంగా ఈ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్టు పాలకమండలి ప్రకటించింది. ఇందులో 250, 500 రూపాయల అద్దెతో గదులతో పాటు, అమెనిటీస్ కాంప్లెక్స్ కూడా వుంటుందని పేర్కొంది.**

**రాత్రులలో ఆలయం ఎదురుగా ఆరుబయట నిద్రపోతున్న భక్తుల కోసం ఈ నిర్మాణం చేయనున్నట్టు పేర్కొంది.**

**అలాగే ఒక్కసారిగా 10వేల మందికి ఉచిత అన్నదానం చేసేలా ఓ భవనాన్ని నిర్మించనున్నట్టు కూడా పాలకమండలి ప్రకటించింది.**

**ఈ రెండు నిర్ణయాల కంటే మెరుగైన నిర్ణయాలు తీసుకోవటానికి ఉపయుక్త మయ్యే 'బస విజన్'ను ఈ కథనం ద్వారా ఇస్తున్నాం. ఈ మొత్తం కథనం చదివితే 314 కోట్ల రూపాయలు ఖర్చు చేసి తిరుమలలో ఓ పెద్ద భవనాన్ని నిర్మించటం ఇప్పుడు ముఖ్యమా? తక్షణ చర్యలు ముఖ్యమా? పాలకులకు, పాఠకులకు సులభంగా అర్థం అవుతుంది.**

### తక్షణం తీసుకోవాల్సిన చర్యలు...

1. శ్రీవారి భక్తులకు ఫ్యామిలీకార్డుల ద్వారా దర్శనం
2. తలనీలాలను తిరుపతిలో కూడా సమర్పించే ఏర్పాట్లు
3. తిరుపతిలో రైలు, బస్సు, విమానం, నడకదారిలో వచ్చేవారికి ప్రత్యేకంగా సి.ఆర్.ఓల (సహాయకేంద్రాల) ఏర్పాటు
4. తిరుమల, తిరుపతిల్లో విరివిగా లగేజి సెంటర్లు
5. గది కేటాయింపు సమయాన్ని 3 గంటల నుంచి 6 గంటల మధ్యగా వుండేలా తగ్గించటం

పైన పేర్కొన్న అయిదు అంశాలను చర్చింటానికి ముందు మనం ఓ ప్రశ్న వేసుకోవాల్సిన అవసరం వుంది.

### శ్రీవారి భక్తులు తిరుమలలోనే గది ఎందుకు తీసుకుంటారు?

ఎ) దర్శనం పొందే ప్రయత్నాల కోసం

బి) తలనీలాలు సమర్పించేందుకు

సి) లగేజీలను భద్రపరుచుకునేందుకు

డి) స్నానాలకు - ప్రయాణ బడలికను తీర్చుకునేందుకు. వీటికోసం గదుల అవసరం లేకుండా చేస్తే తిరుమలలో బసకు డిమాండ్ తగ్గుతుంది.

### ఫ్యామిలీకార్డుతో బసకూ మేలు...

శ్రీవారి భక్తులకు ఫ్యామిలీకార్డులను ప్రవేశ పెట్టడం వల్ల దర్శనాల విషయంలో ఇబ్బందులు తొలగటమే కాదు. బస విషయంలో కూడా ఎంతో మేలు జరుగుతుంది. తిరుమల యాత్ర ఎప్పుడు దర్శనాన్ని బట్టే ఆధారపడి వుండాలి. అయితే ఇప్పుడు దర్శనం విషయంలో భక్తులకు క్లారిటీ వుండటం లేదు. దర్శనానికి సిఫార్సు లేఖలు తెచ్చే వారికి సయితం మరుసటి రోజు దర్శనం వుంటుందా? వుండదా? తెలియదు. దీంతో వారు సిఫార్సు లేఖతో మొదట గది సంపాదించుకుంటారు. అంటే ఇప్పుడు భక్తుడి గమనాన్ని దర్శనాని కంటే ముందు బస నిర్దేశిస్తోంది. గది దొరికితే ఎలాగైనా దర్శనం చేసుకోవచ్చు అనే రివర్స్ ఆలోచనతో పోతున్నారు. అందువల్ల...

తిరుమలలో 6000 గదులుంటే...

అందులో 3500 గదులు సిఫార్సులున్న వారే తీసుకుంటున్నారు.

ఇది కాకుండా ముందు రోజు నుంచి వుండేవారికి 1000 గదులు.

మిగిలిన గదుల్లో పర్మనెంట్ అలాట్‌మెంట్లు పోను, మిగిలిన వాటిలో 500 రూములు ఎ.ఆర్.పి కౌంటర్‌లోనూ, 500 నుంచి 1000 గదులను మాత్రమే జనరల్ కౌంటర్‌లో కేటాయిస్తున్నారు.

**(దీని గురించి పూర్తి స్థాయి కథనాన్ని మే - 2005 కలియుగ నారదలో ఇచ్చాం. ఓం నమో వేంకటేశాయ.కాంలో పాత సంచికల్లో దీన్ని చూడవచ్చు)**

ఫ్యామిలీకార్డుతో దర్శన సమయం ముందే తెలిసిపోవటం వల్ల భక్తుడి గమనం దర్శనాన్ని బట్టి వుంటుంది.

ఉదయం వేళల్లోనే దర్శనం వున్న వారు తిరుమలలో గది తీసుకోకుండానే తిరుగు ప్రయాణం కూడా అయిపోయే అవకాశం వుంది. అలాగే తమకు క్యూకాంప్లెక్స్ ద్వారానే దర్శనం అవుతుందని మానసికంగా సిద్ధపడి వున్న వారు సయితం గది కోసం ప్రయత్నించటం కంటే, అమెనిటీస్ కాంప్లెక్స్‌లను వినియోగించుకుంటారు. తద్వారా గదులకు డిమాండ్ తగ్గుతుంది.

### తిరుపతిలో తలనీలాల సమర్పణ

ప్రస్తుతం తిరుమలలో మాత్రమే తలనీలాలు సమర్పించే అవకాశం వుంది. తిరుమల యాత్రలో దర్శనానికి వున్నంత ప్రాముఖ్యత తలనీలాల సమర్పణకు కూడా వుంది. తిరుమలకు వచ్చి రద్దీ కారణంగా దర్శనం చేసుకోకుండా అయినా వెళ్లిపోతారేమో గానీ, తలనీలాలు సమర్పించకుండా మాత్రం వెళ్లేవారు వుండరు. తలనీలాలు సమర్పించి మలయప్పస్వామిని గానీ, ఆనంద నిలయాన్ని గానీ దర్శించుకుని వందలాది మంది వెళ్లిపోతుంటారు.

ఈ పరిస్థితిలో తిరుపతిలో కూడా శ్రీవారికి తలనీలాలు సమర్పించే ఏర్పాట్లు చేయాలి. శ్రీనివాసంలోనూ, అలిపిరి వద్ద, కొత్తగా నిర్మించనున్న హరినివాసం, రైల్వేస్టేషన్‌కు దక్షిణాన వున్న గోవిందరాజ సత్రాల వద్ద కళ్యాణకట్టలను ఏర్పాటు చేయాలి.

### తిరుపతిలో సాధ్యమా?

తిరుపతిలో తలనీలాలు సమర్పిస్తారా? అనే సందేహం కలగవచ్చు.

టిటిడి తన ఎస్వీభక్తిచానల్‌లో పెద్దల వద్ద చెప్పించటం, స్క్రోల్స్ వేయటం, అన్ని సత్రాల వద్ద కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేయటం ద్వారా జనామోదం తప్పకుండా తెప్పించాలి. తప్పదు. ఇలా చేయటం వల్ల తిరుమలలో బసకు డిమాండ్ తగ్గుతుంది.

### స్టార్ హెూటల్స్‌లో బస చేసేవారికోసం....

ఒక్కో తరగతి ప్రజల జీవన విధానం ఒక్కో విధంగా వుంటుంది. తిరుపతిలో రోజు రోజుకు స్టార్ హెూటల్స్ పెరుగుతున్నాయి. త్వరలో తాజ్ వంటి అంతర్జాతీయ సంస్థలు



కూడా తమ హెూటల్స్‌ను తిరుపతిలో ప్రారంభించనున్నాయి. ఈ పరిస్థితిలో ఇలాంటి వారి కోసం ప్రత్యేకంగా తిరుపతిలో కళ్యాణకట్టను అన్ని హంగులతో ఏర్పాటు చేయాలి.

స్టార్ హెూటల్స్‌లో బస చేసే వారే కాదు... తిరుపతిలోని ప్రముఖుల ఇండ్లకు వచ్చే అతిథులకు ఉపయుక్తంగా వుండాలి.

రానున్న కాలంలో ధనవంతులు పెరుగుతారు. కంప్యూటర్ ఇంజనీర్లు, ఇంకా ఎన్నో వృత్తుల వల్ల లక్షల్లో సంపాదించేవారు పెరుగుతున్నారు. టిటిడి ఇలాంటి వారికి కూడా వ్యవస్థీకృతమైన పద్ధతుల ద్వారా ఏర్పాట్లు చేయాలి. తప్పదు.

ఆ దగ్గరలోనే విరాళాలతో దర్శనాలకు వెళ్లే దర్శనం కౌంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

### తిరుమలలో కూడా కళ్యాణకట్ట...

భక్తులు తలనీలాలను తిరుపతిలో మాత్రమే ఇవ్వాలనే బలవంతం ఏమీ లేదు. తిరుమలలోనే తలనీలాలు సమర్పిస్తామనుకునే వారు అక్కడికే వెళ్లి ఇవ్వవచ్చు. అయితే చిన్న చిన్నగా తిరుపతిలోనే భక్తులందరూ తలనీలాలు ఇచ్చేలా టిటిడి బాగా ప్రచారం చేయాలి. పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.

### తిరుపతిలో సహాయకేంద్రాలు

టిటిడి తిరుపతిలో కొత్తగా నిర్మించనున్న హరినివాసం పూర్తి అయితే అక్కడ కేంద్ర విచారణ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తోంది. ఇలా ఒక చోట కేంద్ర విచారణ కార్యాలయాన్ని ఏర్పాటు చేయటం వల్ల ఉపయోగం లేదు.

తిరుమలకు వచ్చే భక్తులు విమానాల్లో, రైళ్లలో, కార్లలో, బస్సులో, నడచి వస్తుంటారు. ఏ మార్గంలో వచ్చే వారికి తగ్గట్టు, వారికి అందుబాటులో తిరుపతిలో విచారణ కేంద్రాలుండాలి.

అందులోనూ దర్శనాన్ని ఫ్యామిలీకార్డుతో ముందుగా రిజర్వ్ చేసుకున్న వారు, క్యూ కాంప్లెక్స్ ద్వారా దర్శనానికి వెళ్లేవారు, విరాళాలు ఇచ్చి దర్శనం పొందేవారిని దృష్టిలో పెట్టుకుని ఈ విచారణ కేంద్రాల్లో సహాయ, సహకారాలు అందించాలి.

శ్రీవారి భక్తులందరూ తన అతిథులుగా టిటిడి ఫీల్ అయితే కనీసం పలకరించే ఏర్పాటు కూడా ఎక్కడా చేయలేదు. కాబట్టి ఈ విచారణ కేంద్రాలు, సింగల్‌విండో విధానంలో భక్తులకు వీలైనన్ని సేవలు అందించే పరిస్థితిలో వుండాలి.

### సహాయకేంద్రాలు ఎక్కడెక్కడ...!

రైల్లో, టూరిస్టు బస్సులో వచ్చే వారి కోసం హరినివాసంలోనూ, గోవిందరాజ

తిరుమల యాత్ర ఎప్పడు దర్శనాన్ని బట్టే ఆధారపడి వుండాలి. అయితే ఇప్పడు దర్శనం విషయంలో భక్తులకు క్లారిటీ వుండటం లేదు. దర్శనానికి సిఫార్సు లేఖలు తెచ్చే వారికి సయితం మరుసటి రోజు దర్శనం వుంటుందా? వుండదా? తెలియదు. దీంతో వారు సిఫార్సు లేఖతో మొదట గది సంపాదించుకుంటారు. అంటే ఇప్పడు భక్తుడి గమనాన్ని దర్శనాని కంటే ముందు బస నిర్దేశిస్తోంది. గది దొరికితే ఎలాగైనా దర్శనం చేసుకోవచ్చు అనే రివర్స్ ఆలోచనతో పోతున్నారు. అందువల్ల...

తిరుమలలో 6000 గదులుంటే...

అందులో 3500 గదులు సిఫార్సులున్న వారే తీసుకుంటున్నారు.

ఇది కాకుండా ముందు రోజు నుంచి వుండేవారికి 1000 గదులు.

మిగిలిన గదుల్లో పర్మనెంట్ అలాట్‌మెంట్లు పోను, మిగిలిన వాటిలో 500 రూములు ఎ.ఆర్.పి కౌంటర్‌లోనూ, 500 నుంచి 1000 గదులను మాత్రమే జనరల్ కౌంటర్‌లో కేటాయిస్తున్నారు.

టిటిడి తిరుపతిలో కొత్తగా నిర్మించనున్న హరినివాసం పూర్తి అయితే అక్కడ కేంద్ర విచారణ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తోంది. ఇలా ఒక చోట కేంద్ర విచారణ కార్యాలయాన్ని ఏర్పాటు చేయటం వల్ల ఉపయోగం లేదు.

తిరుమలకు వచ్చే భక్తులు విమానాల్లో, రైళ్లలో, కార్లలో, బస్సుల్లో, నడచి వస్తుంటారు. ఏ మార్గంలో వచ్చే వారికి తగ్గట్టు, వారికి అందుబాటులో తిరుపతిలో విచారణ కేంద్రాలుండాలి.

అందులోనూ దర్శనాన్ని ఫ్యామిలీకార్డుతో ముందుగా రిజర్వ్ చేసుకున్న వారు, క్యూ కాంప్లెక్స్ ద్వారా దర్శనానికి వెళ్లేవారు, విరాళాలు ఇచ్చి దర్శనం పొందేవారిని దృష్టిలో పెట్టుకుని ఈ విచారణ కేంద్రాల్లో సహాయ, సహకారాలు అందించాలి.

సత్రాల్లోనూ, అలిపిరి వద్ద వున్న భూదేవి సత్రాల వద్ద వుండాలి.

విమానాల్లో వచ్చే వారి కోసం విమానాశ్రయంలో వుండాలి.

(ఇప్పుడు విమానాశ్రయంలో టిటిడి సమాచార కేంద్రం కూడా లేదు.)

ఆర్టీసి బస్సుల్లో వచ్చే వారి కోసం శ్రీనివాసంలో వుండాలి.

నడచి వచ్చే వారి కోసం, కార్లలో వచ్చే వారి కోసం అలిపిరి వద్ద వుండాలి.

## సహాయకేంద్రాలు ఎలా వుండాలి? ఎలా ఉపయుక్తం అవ్వాలి?

1. తిరుపతి వచ్చిన భక్తులు నిత్యకృత్యాలు తీర్చుకుని, ప్రయాణబడలిక తీర్చుకునేలా వుండాలి. ఇందుకోసం ప్రతి సహాయ కేంద్రం వద్ద అమెనిటీస్ కాంప్లెక్స్‌లో, వీలును బట్టి గదులు వుండాలి.
2. తలనీలాలు సమర్పించేందుకు కళ్యాణకట్ట వుండాలి.
3. తిరుపతిలో గానీ, తిరుమలలో గదిని కేటాయించాలి.
4. శ్రీవారి దర్శనానికి సంబంధించి పూర్తి వివరాలను ఇవ్వాలి.
5. ఫ్యామిలీకార్డులను జారీ చేసే కౌంటర్ వుండాలి.
6. విరాళాల దర్శనం పొందే దర్శనం కౌంటర్ వుండాలి.
7. ఆధునిక హంగులతో, భద్రాతపరమైన స్కానర్లతో లగేజ్ సెంటర్స్ వుండాలి. ఖరీదైన లగేజీలు పెట్టడానికి భయపడే పని లేకుండా, వేలి ముద్ర లాక్‌గా లగేజ్ లాకర్ వుండాలి.
8. మంచి భోజనం, అల్పాహారం వంటివి వుండాలి.
9. శ్రీవారిసేవలో ఎలా పాల్గొనవచ్చో వివరించే కేంద్రం వుండాలి.

(శ్రీవారిసేవ ఎలా వుండాలనే అంశంపై సెప్టెంబర్ 2006లో పూర్తి స్థాయి విజన్‌ను ఇచ్చాం. అందులో తాత్కాలిక శ్రీవారిసేవకుల వల్ల ఎంత అద్భుతమైన ఉపయోగం వుందో వివరించాం. ఓం నమో వేంకటేశాయ.కాంలో పాత సంచికల్లో ఈ కథనాన్ని చూడగలరు)

## రైలు దిగగానే ఎక్కడికో ఆ పరుగులు ? భక్తుల స్పీడ్‌ను టిటిడి తగ్గించాలి...

మీరు తిరుపతి రైల్వే స్టేషన్‌లో కొద్ది సేపు పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయం ఒకటి తెల్సుకోవచ్చు. తిరుపతి రైల్వే స్టేషన్‌లో రైలు దిగిన స్థానికులు గానీ, యాత్రికులు గానీ ఒకే విధమైన పరుగులాంటి నడకతో రైల్వే స్టేషన్ వెలుపలకు వచ్చేస్తున్నారు. అలా వచ్చిన భక్తుల్లో చాలా మంది జీపుల ద్వారానో, లేదా రైల్వే స్టేషన్ ఎదురుగా పెట్టి వుండే ఆర్టీసి బస్సుల ద్వారానో నేరుగా తిరుమలకు బయలు దేరుతున్నారు. భక్తుల్లో వున్న ఈ స్పీడు టిటిడి కాస్త తగ్గించాల్సిన అవసరం వుంది. రైలు దిగిన ప్రతివారు నేరుగా తిరుమలకు వచ్చేయటం వల్ల తిరుమలలో అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి.

కాబట్టి రైలు దిగిన వారు టిటిడి సహాయ కేంద్రాలకు వచ్చే ఏర్పాటు జరగాలి.

## గదులను గంటలను బట్టి కేటాయించాలి....

తిరుపతిలోని టిటిడి గదులను ఎన్ని గంటలు కావాలంటే అన్ని గంటలు మాత్రమే కేటాయించాలి. ప్రస్తుతం ఇలా చేయక పోవటం వల్ల గదులు లగేజీ సెంటర్లలాగా ఉపయోగపడుతున్నాయి. ఉచిత సత్రాల్లో భక్తులు తమ లగేజీలను పెట్టి తిరుమలకు వెళ్లిపోతున్నారు. ఒకటి, రెండు రోజుల తర్వాత తిరిగి వచ్చి గదిని ఖాళీ చేస్తున్నారు. అక్కడ సిబ్బందికి మామూళ్లు ఇచ్చి మేనేజ్ చేస్తున్నారు. దీని వల్ల తిరుపతిలో గదుల కొరత ఏర్పడుతోంది.

గంటల్లో గది ఎలా కేటాయించాలో ఇదే కథనంలో ముందు ముందు ఇచ్చాం.

## గంటల్లో గది ఇస్తే....

తిరుపతిలో గదులను గంటలకు కూడా కేటాయిస్తే ఎలా వుంటుందో అర్థం కావాలంటే ఓ ఉదాహరణతో చర్చిద్దాం.

***మీరు హైదరాబాద్‌లో వున్నారు. ఫ్యామిలీకార్డుతో హైదరాబాద్‌లోనే మధ్యాహ్నం 12 గంటలకు శ్రీవారి దర్శనం అలాట్ అయ్యింది. మీరు ఉదయం 8 గంటలకు రైల్లో తిరుపతికి వచ్చారు. ప్రస్తుతం సిద్ధంగానే వున్న టిటిడి గోవిందరాజ సత్రాల్లో ఓ మూడు***



తిరుపతి రైల్వే స్టేషన్‌లో రైలు దిగిన స్థానికులు గానీ, యాత్రికులు గానీ ఒకే విధమైన పరుగులాంటి నడకతో రైల్వే స్టేషన్ వెలుపలకు వచ్చేస్తున్నారు. అలా వచ్చిన భక్తుల్లో చాలా మంది జీపుల ద్వారానో, లేదా రైల్వే స్టేషన్ ఎదురుగా పెట్టి వుండే ఆర్టీసి బస్సుల ద్వారానో నేరుగా తిరుమలకు బయలు దేరుతున్నారు.

భక్తుల్లో వున్న ఈ స్పీడు టిటిడి కాస్త తగ్గించాల్సిన అవసరం వుంది. రైలు దిగిన ప్రతివారు నేరుగా తిరుమలకు వచ్చేయటం వల్ల తిరుమలలో అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి.

కాబట్టి రైలు దిగిన వారు టిటిడి సహాయ కేంద్రాలకు వచ్చే ఏర్పాటు జరగాలి.

తిరుపతిలోనే కాదు. తిరుమలలో కూడా భక్తులకు గంటల్లోనే గదిని కేటాయించాలి.

తిరుమలకు వచ్చాక ఎవరైనా గది కావాలంటే రైల్వే రిజర్వేషన్ ఫాంలా, గదుల కేటాయింపు ఫాంలో వివరాలను నమోదు చేస్తారు. అందులో ఎన్ని గంటలు గది కావాలనే కాలమ్ వుంటుంది. అందుకు అయ్యే మొత్తాన్ని కూడా గది పొందే భక్తుడే రాసి ఇస్తారు. ప్రస్తుతం 24 గంటలకు 50 రూపాయలకు అద్దెకు ఇస్తున్న గదిని ఈ పద్ధతిలో అద్దెకు ఇస్తే ఏమవుతుందో చూద్దాం.

మొదటి ఆరు గంటలకు ఉచితం.... 00 రూపాయలు

తర్వాత మూడు గంటలకు 25రూపాయలు

అలా ఆ తర్వాత ప్రతి మూడు గంటలకు 25 రూపాయలు అద్దె పెరుగుతూ పోతుంది.

అంటే మొదటి

24 గంటలకు ..... 150 రూపాయలు

30 గంటలకు ..... 200 రూపాయలు

36 గంటలకు ..... 250 రూపాయలు

48 గంటలకు ..... 350 రూపాయలు

ప్రస్తుతం 48 గంటలకు అద్దె వసూలు చేస్తున్నది... 100 రూపాయలు

ఇలా చేస్తే తనకు నిజంగా ఎన్ని గంటలు అవసరమో అన్ని గంటలు మాత్రమే భక్తుడు గది తీసుకుంటాడు.

*గంటలు కాటేజీని అద్దెకు తీసుకున్నారు. నిత్యకృత్యాలు తీర్చుకున్నారు. గదిలో కుటుంబ సభ్యులను పెట్టేసి, అక్కడే వున్న కళ్యాణకట్టకు వెళ్లి తలనీలాలు సమర్పించారు.*

*లగేజీని అక్కడే వున్న లగేజీ సెంటర్‌లో పెట్టారు. 11గంటలకు తిరుపతిలో బయలుదేరి తిరుమలకు వెళ్లారు. 12 గంటలకు క్యూకాంప్లెక్స్ ద్వారా వెళ్లి దర్శనం చేసుకుని, తిరుమలలో భోజనం చేసి తిరుపతికి సాయంత్రానికి వచ్చేశారు.*

*లగేజీ సెంటర్లో లగేజీ తీసుకుని సాయంత్రం రైలుకు తిరుగు ప్రయాణం అయిపోయారు. ఎలా వుంది. తిరుమల యాత్ర?*

మీకు చాలా బాగుంటుంది. అంతేకాదు మీరు మూడు గంటలు మాత్రమే గది తీసుకుని, ఆ తర్వాత ఖాళీ చేసేయటం వల్ల ఆ గదిని మరొకరికి కేటాయించటానికి వీలవుతుంది.

### తిరుమలలో గది అవసరమా?

ఓ సారి తిరుమలలో గది ఎందుకు తీసుకుంటారనే అంశంలోని పాయింట్స్ చూడండి.

అవన్నీ తిరుపతిలోనే పూర్తి అయిపోతాయి. దీంతో తిరుమలలో గదుల కోసం డిమాండ్ వుండదు. ప్రస్తుతం పాలకమండలి 314 కోట్లతో తిరుమలలో నిర్మించాలనుకుంటున్న నిర్మాణం అవసరమా?

తిరుపతిలో గదుల గురించి చర్చించాం. తిరుమలలో కదా గదులు కావాల్సింది అని అనిపించవచ్చు. కాబట్టి తిరుమలలో గదుల విజన్ గురించి కూడా ఇప్పుడు చర్చిద్దాం.

## తిరుమలలో ఎలా...!

ఇప్పటి వరకు తిరుపతిలో భక్తులకు ఎలాంటి ఏర్పాట్లు చేయాలో చర్చించాం. ఇప్పుడు తిరుమలలో ఎలాంటి ఏర్పాట్లు చేయాలో చూద్దాం.

### అమెనిటీస్ కాంప్లెక్స్ వద్దే ఆర్టీసి బస్సులు ఆగేలా చేయటం

దేవస్థానం తిరుమల సి.ఆర్.ఓ సమీపంలో అమెనీటీస్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేసింది. అయితే అందులోకి జనం అనుకున్నంతగా పోవటం లేదు. ఎంత సమయమైనా సి.ఆర్.ఓ ఎదురుగా వున్న షెల్టర్‌లోనే వుంటున్నారు. ఇందుకు కారణం బస్సులు సి.ఆర్.ఓ వద్ద ఆగటమే. సి.ఆర్.ఓ వద్ద బస్సు దిగగానే తిరుమలలో గది తీసుకుంటే గానీ, తన కుటుంబంతో తాను ప్రశాంతంగా వుండలేననే భావనకు భక్తుడు వస్తున్నాడు. అమెనిటీస్ కాంప్లెక్స్ గురించి తమ ఇరుగు పొరుగు ద్వారా విన్న వారు మాత్రం బస్సు దిగగానే నేరుగా అమెనిటీస్ కాంప్లెక్స్‌లోకి వెళుతున్నారు. అందువల్ల అమెనిటీస్ కాంప్లెక్స్ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి.

దాంతో పాటు ప్రస్తుతం బస్టాండ్‌కు సమీపంలో వున్న మూడు అమెనిటీస్ కాంప్లెక్స్‌ల వద్దకు వంతుల వారీగా తిరుపతి నుంచి తిరుమలకు వచ్చే ఆర్టీసి బస్సులు ఆగేలా చేయాలి. అంటే ప్రతి బస్సు నేరుగా అమెనిటీస్ కాంప్లెక్స్ ముందు వెళ్లి ఆగుతుంది. భక్తుడు మొదట అమెనిటీస్ కాంప్లెక్స్‌లో ఫ్రెష్ అయ్యి ఆ తర్వాత గదికి వెళ్లటమో, దర్శనానికి వెళ్లటమో చేయాలి. అలా బస్సుల్లో వచ్చే భక్తుడు అమెనిటీస్ కాంప్లెక్స్‌కు వెళ్లటాన్ని తప్పనిసరి చేస్తే... ఒకసారి అమెనిటీస్ కాంప్లెక్స్‌లోకి వెళ్లి అక్కడ టిటిడి ఏర్పాటు చేసిన సౌకర్యాలు చూశాక ఇక గది కోసం ప్రయత్నం

## పుష్కరాల్లో ఇంతేకదా.. విమర్శలు రావు

ఇలా తిరుమలలో గదులు గదిని కేటాయిస్తే విమర్శలు వస్తాయా? అనే సందేహం రావచ్చు.

1. పుష్కరాల సమయంలో ప్రైవేటు లాడ్జీలను కూడా ప్రభుత్వం తీసేసుకుని, కచ్చితంగా 12గంటలు మాత్రమే గదులను కేటాయించేలా ఏర్పాటు చేసింది. అప్పుడు ఏ విమర్శలూ రాలేదు.

2. ప్రస్తుతం వేలాది మందికి గదులు ఇవ్వలేక పోతున్నారు. ఈ పరిసితుల్లో కొన్ని గంటలైనా గది ఇవ్వటానికి ఈ ప్రయత్నం చేయటంలో తప్పులేదు.

3. రైల్వేలో కూడా ఇలా గంటల్లోనే గదులను కేటాయిస్తారు.

4. దర్శనంవిషయంలో కులశేఖరపడి వరకు వున్న రోజుల నుంచి మహాలఘు వరకు వచ్చాం. ఈ పరిస్థితిల్లో గదుల విషయం మాత్రం పాత కాలంలో మాదిరిగానే ఇప్పటి కూడా ఒక్కో భక్తుడు రెండు, మూడు రోజులు ఒకే గదిలో నిద్రచేయాలనుకోవటం సబబు కాదు.

చేయాలనే ఆలోచనను దాదాపు విరమించు కుంటాడు. ఉచిత దర్శనానికి వెళ్లే భక్తుడు అమెనిటీస్ కాంప్లెక్స్ నుంచి నేరుగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌కు వెళ్లిపోతాడు. దర్శనం తర్వాత అమెనిటీస్ కాంప్లెక్స్ కు వచ్చి లాకర్‌లోని వస్తువులను తీసుకుని తిరుపతికి వెళ్లిపోతారు.

### అమెనిటీస్ కాంప్లెక్స్‌లో కళ్యాణకట్టలను మెరుగు పరచటం

తిరుమలలోని అమెనిటీస్ కాంప్లెక్స్‌లోని కళ్యాణకట్టలను మరింత మెరుగు పరచాలి. మరింత మంది క్షురకులను నియమించాలి. 90 శాతం మహిళలు మూడు కత్తెర్లు మాత్రం ఇస్తున్నారు. కత్తెర్లు ఇచ్చే మహిళలు క్యూలో వుండటం వల్ల ఇబ్బంది పడుతున్నారు. కత్తెర్లు ఇచ్చేవారికి టిటిడి చేస్తున్న ఏర్పాట్లపై ప్రత్యేకమైన బోర్డులు పెడితే బాగుంటుంది. తద్వారా టిటిడికి కూడా ఖర్చు తగ్గుతుంది.

### గది అవసరం వుండదు...

ఇలా చర్యలు తీసుకుంటే... అమెనిటీస్ కాంప్లెక్స్‌లో తలనీలాలు సమర్పించి, అక్కడ చక్కగా స్నానం చేసి, లాకర్‌లో లగేజీలు పెట్టేసిన వారు ఇక మళ్లీ గది కోసం ప్రయత్నం చేయరు. తద్వారా గదులకు ఎంతో డిమాండ్ తగ్గించవచ్చు. అప్పటికీ గది కోరుకునే వారు వుంటే వారికి గదులను ఎలా కేటాయించాలంటే....

### తిరుమలలోనూ గంటల్లోనే గది... ఖాళీ చేయటానికి నో పోలీస్

తిరుపతిలోనే కాదు. తిరుమలలో కూడా భక్తులకు గంటల్లోనే గదిని కేటాయించాలి.

తిరుమలకు వచ్చాక ఎవరైనా గది కావాలంటే రైల్వే రిజర్వేషన్ ఫాంలా, గదుల కేటాయింపు ఫాంలో వివరాలను నమోదు చేస్తారు. అందులో ఎన్ని గంటలు గది కావాలనే కాలమ్ వుంటుంది. అందుకు అయ్యే మొత్తాన్ని కూడా గది పొందే భక్తుడే రాసి ఇస్తారు. ప్రస్తుతం 24 గంటలకు 50 రూపాయలకు అద్దెకు ఇస్తున్న గదిని ఈ పద్ధతిలో అద్దెకు ఇస్తే ఏమవుతుందో చూద్దాం.

### ఫ్యామిలీకార్డుతోనే గదులు

తిరుమలలో అమెనిటీస్ కాంప్లెక్స్ లలో వున్న కళ్యాణకట్టలో తలనీలాలు సమర్పించే వారి నుంచి కూడా వేలి ముద్రలు తీసుకుని టోకెన్లు ఇస్తున్నారు. ఇంత చిన్న విషయంలో అవినీతి జరగకూడదని బయో మెట్రిక్స్‌ను ప్రవేశపెట్టిన వారు, గదుల కేటాయింపులో ఎందుకు పెట్టలేదు?

ఇప్పటికైనా గదుల కేటాయింపుపై బయో మెట్రిక్స్‌ను ప్రవేశపెట్టాలి. ఎటూ దర్శనాలకు ఫ్యామిలీకార్డులు వుంటాయి. ఆ కార్డుల ద్వారా కూడా గదులను కేటాయించవచ్చు. తద్వారా గదుల బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించటానికి వీలవుతుంది. అంతేకాక ఒకరే రెండు, మూడు గదులు తీసుకోకుండా కూడా చర్యలు తీసుకోవచ్చు.

మొదటి ఆరు గంటలకు ఉచితం.... 00 రూపాయలు

తర్వాత మూడు గంటలకు 25రూపాయలు

అలా ఆ తర్వాత ప్రతి మూడు గంటలకు 25 రూపాయలు అద్దె పెరుగుతూ పోతుంది.

అంటే మొదటి

24 గంటలకు ..... 150 రూపాయలు

30 గంటలకు ..... 200 రూపాయలు

36 గంటలకు ..... 250 రూపాయలు

48 గంటలకు ..... 350 రూపాయలు

ప్రస్తుతం 48 గంటలకు అద్దె వసూలు చేస్తున్నది... 100 రూపాయలు

ఇలా చేస్తే తనకు నిజంగా ఎన్ని గంటలు అవసరమో అన్ని గంటలు మాత్రమే భక్తుడు గది తీసుకుంటాడు. ఇప్పుడు ఇలాంటి వ్యవస్థ లేకుండా 24 గంటలు గది కేటాయించటం, ఆ తర్వాత ఒక నిమిషం ఆలస్యం అయినా మరో 24 గంటలు ఎక్స్‌టెన్షన్ చేస్తుండటం వల్ల ఎటూ మరో 24 గంటలు గది వుంది కదా అని తిరుమలలో గది పెట్టుకుని కాళహస్తి, కాణిపాకం వంటి క్షేత్రాలను చూసి వస్తున్నారు. దీని వల్ల నిజంగా అవసరమైన వారికి గదులు లేకుండా, చెట్ల కింద వుండాల్సి వస్తోంది.

ప్రస్తుతం 48 గంటలుగా గదుల్లో వున్న వారిని పోలీసుల సహాయంతో ఖాళీ చేయించాలని టిటిడి భావిస్తోంది. ఆ పని లేకుండా ఎవరికి వారు ఖాళీ చేసేస్తారు.

***(ఆరు గంటలు ఉచితం, గది ధరలు ఇవ్వన్నీ ఉధాహరణకు మాత్రమే. పాలకులు తమ ఇష్టానుసారం ధరలను నిర్ణయించుకుంటారు)***

### పుష్కరాల్లో ఇంతేకదా.. విమర్శలు రావు

ఇలా తిరుమలలో గదులు గదిని కేటాయిస్తే విమర్శలు వస్తాయా? అనే అనుమానం రావచ్చు.

1. పుష్కరాల సమయంలో ప్రైవేటు లాడ్జీలను కూడా ప్రభుత్వం తీసేసుకుని, కచ్చితంగా 12గంటలు మాత్రమే గదులను కేటాయించేలా ఏర్పాటు చేసింది. అప్పుడు ఏ విమర్శలూ రాలేదు.

2. ప్రస్తుతం వేలాది మందికి గదులు ఇవ్వలేక పోతున్నారు. ఈ పరిసితుల్లో కొన్ని గంటలైనా గది ఇవ్వటానికి ఈ ప్రయత్నం చేయటంలో తప్పులేదు.

3. రైల్వేలో కూడా ఇలా గంటల్లోనే గదులను కేటాయిస్తారు.

4. దర్శనంవిషయంలో కులశేఖరపడి వరకు వున్న రోజుల నుంచి మహాలఘు వరకు వచ్చాం. ఈ పరిస్థితిల్లో గదుల విషయం మాత్రం పాత కాలంలో మాదిరిగానే ఇప్పటి కూడా ఒక్కో భక్తుడు రెండు, మూడు రోజులు ఒకే గదిలో నిద్రచేయాలనుకోవటం సబబు కాదు.

### నో ఎక్స్‌టెన్షన్... నో అవినీతి

గదులు తీసుకునేపుడే ఎవరికి ఎన్నిగంటలు కావాలో నిర్ణయించుకునే తీసుకుంటారు. ఇప్పుడున్నట్టు గదులకు ఎక్స్‌టెన్షన్ ఇచ్చే వ్యవస్థ అవసరం లేదు. తద్వారా అవినీతికి తావు వుండదు.

### పారదర్శకంగా గదుల కేటాయింపు

తిరుపతిలో అయిదు చోట్ల సహాయక కేంద్రాలుండాలని ప్రతిపాదించాం. అయితే తిరుమలలో మాత్రం రెండే చోట్ల సహాయక కేంద్రాలుంటే చాలు.

ఒక చోట మధ్యతరగతిలోపు వారికి, మరో చోట పద్మావతి ఏరియాకు కేటాయింపులుంటాయి. తిరుమలలో ఎక్కడ, ఏ గది కావాలన్నా, ఏ కౌంటర్‌లోనైనా తీసుకోవచ్చు.

## బయోమెట్రిక్స్‌తో గది కేటాయింపు ఫ్యామిలీకార్డుతో కేటాయింపు

తిరుమలలో అమెనిటీస్ కాంప్లెక్స్‌లలో వున్న కళ్యాణకట్టలో తలనీలాలు సమర్పించే వారి నుంచి కూడా వేలి ముద్రలు తీసుకుని టోకెన్లు ఇస్తున్నారు. ఇంత చిన్న విషయంలో అవినీతి జరగకూడదని బయోమెట్రిక్స్‌ను ప్రవేశపెట్టిన వారు, గదుల కేటాయింపులో ఎందుకు పెట్టలేదు?

ఇప్పటికైనా గదుల కేటాయింపుపై బయోమెట్రిక్స్‌ను ప్రవేశపెట్టాలి. ఎటూ దర్శనాలకు ఫ్యామిలీకార్డులు వుంటాయి. ఆ కార్డుల ద్వారా కూడా గదులను కేటాయించవచ్చు. తద్వారా గదుల బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించటానికి వీలవుతుంది. దీని వల్ల ఒకరే రెండు, మూడు గదులు తీసుకోవటానికి కూడా వీలుకాదు.

## ప్రతి సబ్ ఎంక్వైరీ ఆఫీసు వద్ద లగేజీ సెంటర్ - మినీ అమెనిటీస్ కాంప్లెక్స్

తిరుమలలో ప్రతి ఏరియాకు ఓ సబ్ ఎక్వైరీ ఆఫీసు వుంది. ఇక్కడ లగేజీ సెంటర్‌ను, మినీ అమెనిటీస్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేయటం వల్ల చాలా ఉపయోగాలున్నాయి.

అమెనిటీస్ కాంప్లెక్స్‌లలో మహిళలకు, పురుషులకు వేరు వేరుగా ఏర్పాట్లు జరగాలి. సాధారణంగా తిరుమలలో దర్శనానికి వెళ్లిన తర్వాత గదిని లగేజీలను భద్రపరుచుకోవటానికే వాడుకుంటున్నారు. లగేజీలను సబ్ ఎక్వైరీ ఆఫీసులోనే పెట్టుకునే ఏర్పాటు వుంటే అక్కడ పెట్టేస్తారు. అలాగే సెల్‌ఫోన్లను పెట్టుకునే ఏర్పాటు వుంటే సరిపోతుంది.

దర్శనం పూర్తి చేసుకుని వచ్చి ఫ్రెష్ అయి తిరుగు ప్రయాణం అయ్యే అవకాశం వుంటుంది.

> **గదుల అడ్వాన్స్ రిజర్వేషన్ రద్దు చేయాలి**
>
> గదులను ముందుగా రిజర్వ్ చేయటం పూర్తిగా అశాస్త్రీయం. గది ముందుగా రిజర్వ్ చేసుకున్న వారు, గదిరిజర్వేషన్‌ను చేతిలో పెట్టుకుని తిరుమలకు రావటం ఎలా వుందంటే నాడా దొరికిందని గుర్రం దొరికకందన్న చందంగా వుంది. దర్శనం రిజర్వ్ చేసుకోకుండా, గది మాత్రం రిజర్వ్ చేసుకున్న వారు ప్రస్తుతం తిరుమలకు వస్తున్నందున ఏమవుతోంది. వారు గది రిజర్వ్‌చేసుకున్న రోజే, వారికి దర్శనం దొరకటం లేదు. ఇలాంటి వారు ఎ.ఎ.డిని బ్లాక్‌లో కొంటున్నారు. సెల్లార్‌ను బ్లాక్‌లో కొంటున్నారు. అడ్వాన్స్‌గా గదులను కేటాయించటం రద్దు చేస్తే... గది రిజర్వ్ చేసుకున్నాం కాబట్టి తిరుమలకు వెళ్లాలని వచ్చేవారు రారు కదా. దర్శనం లేక పోయినా తిరుమలలో వుండరు కదా!

## కావాలంటే మళ్లీ వేరే గది...

దర్శనానికి వెళ్లేముందు ఇతరుల సౌకర్యం కోసం గదిని ఖాళీ చేసిన వారు, దర్శనాల తర్వాత తమకు మళ్లీ మరో మూడు గంటలు గది కావాలనుకుంటే, వారికి ముందుగా గదిని కేటాయించిన సబ్ ఎక్వైరీ పరిధిలోనే మళ్లీ గదిని కేటాయించే ఏర్పాటు వుండాలి. ఇందుకోసం గది ఖాళీ చేసేపుడే అడిగి తెల్సుకుని, ఆ మేరకు ఏర్పాటు చేయాలి. తద్వారా భక్తులకు ఖర్చు కూడా తగ్గుతుంది. మరింత మందికి గది అందుబాటులోకి వస్తుంది.

## స్వచ్ఛందగా గది ఖాళీ చేసేలా గదుల్లో టిటిడి ప్రచారం...

గదులను వీలైనంత త్వరగా ఖాళీ చేస్తే మరింత మందికి ఉపయుక్తం అవుతుందన్న విషయాన్ని టిటిడి ప్రతిగదిలోనూ ప్రచారం చేయాలి. ఇందుకోసం ప్రతిగదిలోనూ అన్ని భాషల్లోనూ కరపత్రాలను ఏర్పాటు చేయాలి. గదిలేని కారణంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో తెలిస్తే వీలైనంత త్వరగా తమ అవసరాలు తీర్చుకుని, గదిని ఖాళీ చేయటానికి తద్వారా మంచివారు టిటిడికి సహకరిస్తారు.

## సామంతుల రాజ్యం పోవాలి

రిసెప్షన్ వ్యవస్థలో పై అధికారుల నుంచి కిందిస్థాయి వరకు అవినీతి తప్పనిసరి అయిపోయింది. అవినీతికి పాల్పడని వారిపై యాత్రికుల వద్ద నుంచి దొంగ ఫిర్యాదులు ఇప్పించి, సస్పెండ్ చేయిస్తామని బెదిరించే తీవ్రమైన పరిస్థితులున్నాయి. రిసెప్షన్‌వైపు సంస్కరణలకు ఇప్పటి వరకు ఎవ్వరూ ప్రయత్నం చలేదు. సబ్‌ఎంక్వైరీ కార్యాలయం పరిధిలో ఏం చేయాలంటే..

1. రోజులో ఎన్ని గదుల బాధ్యత చూస్తే అంత ఇన్సెంటివ్ ఇవ్వాలి. దీని వల్ల వేగవంతమైన సర్వీసును భక్తులకు అందిస్తారు.

2. కార్యాలయమే ప్రతిదానికి పూర్తి బాధ్యతగా వుండేలా ఏర్పాటు జరగాలి. ప్రతి గదికి తక్కువ ఖర్చుతో ఇంటర్‌కమ్ ఫోన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. తద్వారా సిబ్బందిలో జవాబుదారీతనం పెరిగేలా చేయాలి.

3.రాత్రివేళల్లో అటెండర్లు ఎక్కడుం టున్నారు. ఏం చేస్తున్నారు. మూమెంట్ రిజిస్టర్ వుండాలి. థంబ్ ఇంప్రెషన్‌తో అటెండెన్స్ వుండాలి.

4. రాత్రివేళల్లో గదులు ఖాళీ అయినా వేకన్సీ చూపటం లేదని తెలుస్తోంది. ఎందుకంటే రాత్రివేళ పారిశుధ్య సిబ్బంది విధుల్లో వుండటం లేదు. కాబట్టి రాత్రివేళల్లో కూడా పారిశుద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలి. కొత్త వ్యవస్థలో గది ఖాళీ విషయం ప్రత్యేకంగా చెప్పాలిన అవసరం కూడా వుండదు.

## గదుల అడ్వాన్స్ రిజర్వేషన్ రద్దు చేయాలి

గదులను ముందుగా రిజర్వ్ చేయటం పూర్తిగా అశాస్త్రీయం. గది ముందుగా రిజర్వ్ చేసుకున్న వారు, గదిరిజర్వేషన్‌ను చేతిలో పెట్టుకుని తిరుమలకు రావటం ఎలా వుందంటే నాడా దొరికిందని గుర్రం దొరికకందన్న చందంగా వుంది. దర్శనం రిజర్వ్ చేసుకోకుండా, గది మాత్రం రిజర్వ్ చేసుకున్న వారు ప్రస్తుతం తిరుమలకు

వస్తున్నందున ఏమవుతోంది. వారు గది రిజర్వ్‌చేసుకున్న రోజే, వారికి దర్శనం దొరకటం లేదు. ఇలాంటి వారు ఎ.ఎ.డిని బ్లాక్‌లో కొంటున్నారు. సెల్లార్‌ను బ్లాక్‌లో కొంటున్నారు. అడ్వాన్స్‌గా గదులను కేటాయించటం రద్దు చేస్తే... గది రిజర్వ్ చేసుకున్నాం కాబట్టి తిరుమలకు వెళ్లాలని వచ్చేవారు రారు కదా. దర్శనం లేక పోయినా తిరుమలలో వుండరు కదా!

### అడ్వాన్స్ రిజర్వేషన్ వల్ల గదుల వృధా

ప్రస్తుతం అడ్వాన్స్ రిజర్వేషన్ వల్ల ప్రతి రోజు ఎ.ఆర్.పిలో రాత్రి 8 నుంచి 12 వరకు కనీసం వంద గదులైనా వృధా అవుతున్నట్టు సమాచారం. ముందుగా గది రిజర్వ్ చేసుకున్న వారికి గది కేటాయించక పోతే కోర్టులో కేసులు వేస్తారు. గది కేటాయించని ఎ.ఆర్.పి కౌంటర్ ఉద్యోగి ఉద్యోగం పోవటం ఖాయం. అందువల్ల ఎంత రద్దీ వున్నా అడ్వాన్స్‌డ్ రిజర్వేషన్ వారి కోసం గదులను బ్లాక్ చేస్తున్నారు. ఒకవేళ అడ్వాన్స్ రిజర్వేషన్‌లో గది పొందిన వారు తిరుమల యాత్రను రద్దు చేసుకుంటే వారి కోసం బ్లాక్ చేసిన గది వృధా అవుతోంది.

అందువల్ల అడ్వాన్స్ రిజర్వేషన్ విధానాన్ని రద్దు చేస్తే ఇలా గదులు వృధా కాకుండా వుంటుంది.

### ఇప్పటి వరకు రిజర్వ్ చేసిన గదులకు డెడ్‌లైన్

ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా వున్న టిటిడి ఆన్‌లైన్ సెంటర్స్ ద్వారా గదులను అడ్వాన్స్ బుక్కింగ్‌లో కేటాయించి వుంటారు. అలాగే ఇంటర్‌నెట్ కోటా ద్వారా కూడా కేటాయించి వుంటారు. అవి తప్ప, ఇకపై కొత్తగా ఆన్‌లైన్ సెంటర్స్‌లో గదులను కేటాయించకూడదు.

### భక్తులకు భయం అవసరం లేదు...

అడ్వాన్స్‌లో గది రిజర్వ్ చేసుకోకపోతే ఎలా అని భక్తులు భయపడాల్సిన పని వుండదు. ఇప్పుడున్న అద్దె విధానం వల్ల కేవలం 15వేల నుంచి 25వేల మందికి మాత్రమే బస ఏర్పాటు చేయగలుగుతున్నారు. దర్శనాల విషయంలో స్పష్టత, తిరుపతి, తిరుమలలో చేయాల్సిన ఏర్పాట్ల గురించి చర్చించిన

ప్రస్తుతం అడ్వాన్స్ రిజర్వేషన్ వల్ల ప్రతి రోజు ఎ.ఆర్.పిలో రాత్రి 8 నుంచి 12 వరకు కనీసం వంద గదులైనా వృధా అవుతున్నట్టు సమాచారం. ముందుగా గది రిజర్వ్ చేసుకున్న వారికి గది కేటాయించక పోతే కోర్టులో కేసులు వేస్తారు. గది కేటాయించని ఎ.ఆర్.పి కౌంటర్ ఉద్యోగి ఉద్యోగం పోవటం ఖాయం. అందువల్ల ఎంత రద్దీ వున్నా అడ్వాన్స్‌డ్ రిజర్వేషన్ వారి కోసం గదులను బ్లాక్ చేస్తున్నారు. ఒకవేళ అడ్వాన్స్ రిజర్వేషన్‌లో గది పొందిన వారు తిరుమల యాత్రను రద్దు చేసుకుంటే వారి కోసం బ్లాక్ చేసిన గది వృధా అవుతోంది.

అంశాలు అమలులోకి వస్తే ఇప్పుడు తిరుమలలో వున్న 6000 గదులే చాలా వరకు ఖాళీగా వుంటాయి. ఆ 6000 గదులను కనీసం 18వేల కుటుంబాలకు ఇవ్వవచ్చు. ఒక్కో కుటుంబానికి ముగ్గురు నుంచి 5 మంది సభ్యులుగా భావించినా 54వేల మంది నుంచి 90వేల మందికి బస సాధ్యం. కాబట్టి భక్తులు భయపడాల్సిన పని లేదు. ఇది కాకుండా తిరుపతిలో కూడా ఇదే తీరులో బస అందుబాటులో వుంటుంది.

### హరినివాసం రైలు ఎక్కేవారికోసమా? రైలు దిగిన వారి కోసమా?

రైల్వే స్టేషన్ ఎదురుగా నిర్మిస్తున్న హరినివాసం తమ తమ ఊర్ల నుంచి తిరుపతికి వచ్చిన వారి కోసమా? తిరిగి తమ ఊర్లకు వెళుతున్న భక్తుల కోసమా?

ఈ విషయంలో టిటిడి సరైన విజన్‌తో వుండాలి. తిరుపతికి వచ్చిన వారి కోసం హరినివాసాన్ని పరిమితం చేస్తే...

తిరుగు ప్రయాణానికి కొన్ని గంటల ముందే తిరుపతికి వచ్చేసే వారికి ఎక్కడ? ఎలాంటి సౌకర్యాలు కల్పించాలి?

### అన్నీ అర్ధరాత్రి రైళ్లే...

తిరుపతికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే రైళ్లు కొద్ది నిమిషాలే ఆగివెళ్లిపోతాయి.

ప్రయాణికులకు తిరుగు ప్రయాణంలో ఎలాంటి మనస్తత్వం వుంటుంది? ముఖ్యంగా అర్ధరాత్రి 12.05 నిమిషాల నుంచి ఉదయం 6 గంటల వరకు వున్న రైళ్లలో ప్రయాణించాల్సిన వారు రైల్వే స్టేషన్‌లోనే వుండాలనుకుంటారు. ఎందుకంటే అక్కడ వుంటేనే స్టేషన్‌కు వచ్చి 5, 10 నిమిషాలు మాత్రమే వుండే రైళ్లను భక్తులు సకాలంలో అందుకోగలరు. ఒక వేళ వారు వెళ్లాల్సిన రైలు ఒక గంటో, రెండు గంటల్లో ఆలస్యంగా వచ్చినా అక్కడ వుండి నింపాదిగా రైలు ఎక్క గలరు. అదే హరినివాసంలో నిర్మించే అమెనిటీస్ కాంప్లెక్స్‌లో వుంటే రైళ్ల రాక పోకలపైన కలవరంతో మానసికంగా నానా ఇబ్బందులు పడతారు.

### ఫ్లాట్‌ఫారాలపై డార్మిటరీ నిర్మించాలి

తిరుగు ప్రయాణం వారికి హరినివాసం ఉపయోగపడదంటే ఏంచేయాలనే ప్రశ్న ఉత్పన్నం కావచ్చు. దీనికో చక్కటి మార్గం ఉంది.

రైల్వేస్టేషన్‌లో మొదటి ఫ్లాట్‌ఫాంలో నిర్మించిన గదులను అద్దెకు ఇస్తారు. అయితే ఈ విషయం చాలామందికి తెలియదు. పైగా అవి అందరికీ ఇవ్వరు. బ్రేక్ జర్నీ ఉన్నవారికి, రైలు దొరకడం ఆలస్యం అయినవారికి,లేదా సిఫార్సు ఉన్న పెద్దలకు లభిస్తాయి. కొంచెం దీనిపై అవగాహన ఉన్నవారు గదుల లభ్యత పట్టికను పరిశీలిస్తారు. అయితే అక్కడ ఎప్పుడూ గదుల లభ్యతపై ఎర్రరంగు లైటు వెలుగుతుంటుంది.

తిరుపతి రైల్వేస్టేషన్ ఫ్లాట్‌ఫామ్‌లను ఓసారి పరిశీలించండి. పైన రేకులు కప్పి కనపడతాయి. ఆ రేకులను తీసివేసి అక్కడ డార్మెంటరీని నిర్మిస్తే ఎలా వుంటుంది?

దీనివల్ల ప్రయాణికులు ఎటువంటి ఇబ్బందీ లేకుండా తమ రైలు కోసం వేచి వుండటానికి అవకాశం ఉంటుంది. అదే హరినివాసమైతే అక్కడ రైలు వచ్చేస్తుందేమో. మెలకువ రాదేమో అనే ఆందోళన ఉంటుంది. అదే రైల్వేస్టేషన్‌పైనే డార్మిటరీ నిర్మిస్తే తను ఎక్కాల్సిన రైలు ఎనౌన్స్‌మెంట్ విన్నపుడు కిందకు దిగి వచ్చి రైలు ఎక్కేస్తారు.

### రైల్వే అనుమతి తప్పనిసరి...

రైల్వేశాఖ తమ పరిధిలో ఏ చిన్న పనినీ ఇతరులకు అప్పగించదు. కాబట్టి టిటిడి

స్వయంగా ఈ పని చేసినా సరే, లేదూ తిరుపతి రైల్వేస్టేషన్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కృషి చేసినా సరే. మొత్తానికి తిరుగు ప్రయాణం అయ్యే వారి కోసం మాత్రం ఏర్పాట్లు జరగాలి.

## సప్తగిరి సత్రాలతో ప్రయోగం...

తిరుమలలోని గదులన్నిటినీ ఇలా గంటలను బట్టి కేటాయిస్తే టిటిడిపైన తీవ్రమైన విమర్శలు వస్తాయి. ఇప్పుడు తిరుమలలోని గదులలో కుషి చేస్తున్నది వివిఐపిలు, వారి బంధుగణం. గది తాళం పెట్టి తిరుమల, తిరుపతిలో షికార్లు చేసే వారు రెండు, మూడు రోజులు గదులను తమ అధీనంలోనే వుంచుకుంటున్నారు.

సామాన్యులకు కనీస అవసరాలకు కూడా గదులు లభించక నానా అవస్థలు పడుతున్నారు.

<u>ముఖ్యంగా కుటుంబంతో వచ్చిన మధ్యతరగతి వారికి అమెనిటీస్ కాంప్లెక్స్‌లో బాత్‌రూములు, మరుగుదొడ్లు ఉపయోగించు కోవటానికి ఇబ్బందిగా వుంటుంది.</u>

<u>గదిలో స్నానాలు చేయటం, మరుగుదొడ్లు ఉపయోగించుకున్నట్టు అమెనిటీస్ కాంప్లెక్స్ లో వీలుపడదు. అలాగే దుస్తులు మార్చుకోవటానికి, లగేజీలను సర్దుకోవటానికి కాస్త ప్రైవసీ వుండాలని కోరుకుంటారు. ఇలాంటి కనీస అవసరాలకు ప్రస్తుతం చాలా మందికి ఓ గంట కూడా గది దొరకటం లేదు.</u>

<u>ఈ పరిస్థితిల్లో కనీస అవసరాలను కాస్త సెక్యూర్డ్ మైండ్‌లో నిర్వర్తించుకోవాలనుకునే వారికి ఓ గదిని టిటిడి మూడు గంటలు కేటాయించినా ఆనందమే.</u>

అది కూడా దొరకనీయకుండా పలుకుబడి వున్న వారు కబ్జా చేస్తున్నారు.

ఈ కొత్త విధానాన్ని తిరుమల మొత్తం అమలు పరిస్తే పలుకుబడి వున్న దుర్మార్గులు క్షణాల్లో ఈ విధానాన్ని నీరుకార్చేలా చేయగలరు. అందుకే ఈ విధానాన్ని తిరుమలలోని ఓ ఏరియాలోని గదులతో మొదట మొదలు పెట్టాలి. ఫిల్టర్‌హౌస్ ఏరియాలోని సప్తగిరి సత్రాలైతే ఇందుకు బాగుంటుంది. ఆ గదులు శ్రీవారి ఆలయానికి, అన్నదానానికి, కళ్యాణకట్టకు, బస్టాండ్‌కు అన్నిటికీ సమీపంలో వుంది.

కొత్త విధానాన్ని తిరుమల మొత్తం అమలు పరిస్తే పలుకుబడి వున్న దుర్మార్గులు క్షణాల్లో ఈ విధానాన్ని నీరుకార్చేలా చేయగలరు. అందుకే ఈ విధానాన్ని తిరుమలలోని ఓ ఏరియాలోని గదులతో మొదట మొదలు పెట్టాలి. ఫిల్టర్‌హౌస్ ఏరియాలోని సప్తగిరి సత్రాలైతే ఇందుకు బాగుంటుంది. ఆ గదులు శ్రీవారి ఆలయానికి, అన్నదానానికి, కళ్యాణకట్టకు, బస్టాండ్‌కు అన్నిటికీ సమీపంలో వుంది.

## ఖాళీ చేయకుంటే ఫైన్

<u>సప్తగిరి సత్రాల్లో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం6 గంటల వరకు కేటాయించే గదులను 3గంటలు మాత్రమే కేటాయించాలి. అందుకు సమ్మతిస్తేనే గదిని కేటాయించాలి. అలాగే సాయంత్రం 6 గంటలపైన 12 గంటల సమయం గదిని కేటాయించాలి. ఉదయం 6 గంటల లోపు వారు ఖాళీ చేయకుంటే భారీగా ఫైన్ వుండాలి.</u>

ఆ విధంగానే వారి వద్ద నుంచి కాషన్ డిపాజిట్ కూడా స్వీకరించాలి. అలా లేదంటే మానవ సహజ స్వభావంతో వ్యవహరిస్తారు.

## ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు ఎందుకంటే?

ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు మాత్రం 3గంటల గది కేటాయింపు విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు పరచాలి అని ప్రతిపాదించటానికి మరో బలమైన కారణం కూడా వుంది.

<u>ఉదయం 8 గంటలకు, రాత్రి 8 గంటలకు టిటిడి రిసెప్షన్ సిబ్బంది మొత్తం డ్యూటీలు మారుతుంటారు. ఆ సమయంలో గదులను ఖాళీ చేయించటం గానీ, తిరిగి కేటాయించటం గానీ కష్టం. కాబట్టి ఉదయం 6 గంటలకు అని ప్రతిపాదించాల్సి వస్తోంది.</u>

టిటిడి ఉద్యోగుల డ్యూటీ సమయంలో మార్పు తెస్తే గదుల కేటాయింపు సమయాన్ని కూడా కాస్త మార్చుకోవచ్చు.

ప్రతినిత్యం టిటిడి వార్తలకోసం...
www.omnamovenkatesaya.com

## ఒక్కో ఏరియాగా తిరుమలలో కొత్త విధానం

ఈ ప్రయోగంలో కొత్త విధానంలో సాధకబాధకాలు తెలిసి వస్తాయి. దీంతో తిరుమల మొత్తం పటిష్టమైన గదుల కేటాయింపు విధానానికి మార్గం సుగమం అవుతుంది. అయినా తిరుమల మొత్తం ఒకేసారి ఈ విధానంలోకి తేకుండా, ఒక్కో ఏరియాను ఇలా చేసుకుంటూ పోతే ఓ సంవత్సరానికి భక్తులకు కూడా అలవాటు అవుతుంది.

## 314 కోట్లు ఖర్చు పెట్టాలా?

ఈ మొత్తం కథనం చదివిన తర్వాత తిరుమలలో గదుల నిర్మాణం కోసం 314 కోట్ల రూపాయలతో మెగా కాంప్లెక్స్ నిర్మించాలా? ఫ్యామిలీకార్డు ఇస్తూ, గదుల కేటాయింపులో చిన్న చిన్న మార్పులు చేస్తే సరిపోతుందా పాలకులు గ్రహించగలరు.

## ఇదంతా పి.ఆర్.ఓ విభాగం చేయాలి

నిజానికి ప్రజల అవసరం ఏమిటో తెల్సుకోవటం ఇప్పుడున్న టిటిడి వ్యవస్థలో ఇ.ఓలకు, ఛైర్మన్‌కు అయ్యేపని కాదు. వారికి పూర్తి డాటాను ఇవ్వాల్సిన బాధ్యత పి.ఆర్.ఓ విభాగానిది. అయితే ఆ విభాగం చేయటం లేదు. అందుకే ఈ పరిస్థితి.

శ్రీవారిసేవగా భావించి ఆ విభాగం చేయాల్సిన పనిని మనం చేస్తున్నాం.

## త్వరలో భోజనం విజన్...

ఇక పోతే 10 వేల మంది కోసం అన్నదానం కాంప్లెక్స్‌ను నిర్మించాలని టిటిడి భావిస్తోంది. దర్శనం విషయంలోనూ, బస విషయంలోనూ ఈ సంచికలో విజన్‌ను ప్రచురించాం. ఇలాగే భక్తుల భోజనాల విషయంలో కూడా సమగ్రమైన విజన్‌ను ప్రచురిస్తాం. అప్పుడు 10వేల మందికి ఒకే సారి అన్నదానం చేయటానికి పెద్ద కాంప్లెక్స్ అవసరమా? కాదా? భక్తులకు భోజనం విషయంలో కూడా ఎంత గొప్ప సేవలు, సులభమైన మార్గాల్లో చేయవచ్చో తెల్సుకుందాం.

- కలియుగ నారద బ్యూరో